ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20.02.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా ఈ మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేస్తారు.
2. సోల్ నాయకత్వ సదస్సు మొదటి ఎడిషన్ రేపటి నుంచి న్యూ డిల్లీలో జరుగుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు.
3. ప్రజలు అపరిమితంగా భూమిని కొనుగోలు చేయకుండా నిరోధించేందుకు ఉత్తరాఖండ్ కేబినెట్ కొత్త బిల్లుకు ఆమోదం తెలిపింది.
4. ఐసిసి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం భారత జట్టు, బంగ్లాదేశ్ జట్టుతో తలపడుతుంది.

--------------------

**DELHI-CM**

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఈ రోజు న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో శాసనసభ పక్ష నేతగా రేఖా గుప్తా పేరును ప్రకటించిన తర్వాత ఆమె లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాను రాజ్

నివాస్‌లో కలిసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ మధ్యాహ్నం లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, రేఖా గుప్తాతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లు హాజరయ్యారు. దాదాపు 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ స్థానం నుంచి రేఖా గుప్తా విజయం సాధించారు. ఆమె 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలంయలోని దౌలత్ రామ్ కాలేజీలో ABVPతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఢిల్లీ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా కూడా రేఖా గుప్తా పనిచేశారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఢిల్లీ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**NSD**

----------------------

**REKHA GUPTA-PM**

తనను ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేసినందుకు రేఖా గుప్తా బిజెపి అగ్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.. తనలాంటి సామాన్యురాలిపై అపారమైన విశ్వాసాన్ని ఉంచి, ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

**-------------బైట్-----------**

**NSD**

----------------------

**VIJENDER GUPTA-SPEAKER DELHI**

ఢిల్లీ శాసన సభ స్పీకర్‌గా బీజేపీ నేత విజేందర్ గుప్తా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన రోహిణి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ప్రదీప్ మిట్టల్‌పై 37 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. విజేందర్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ... ఢిల్లీ శాసన సభ స్పీకర్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సభలో ఆరోగ్యకరమైన చర్చలు జరుగుతాయని, స్పీకర్ గా తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని చెప్పారు.

**-----------బైట్--------**

**NSD**

-----------------------

**PM SOUL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సోల్ నాయకత్వ సదస్సు మొదటి ఎడిషన్‌ను ప్రారంభిస్తారు. భూటాన్ ప్రధానమంత్రి దాషో షెరింగ్ టోబ్‌గే గౌరవ అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సోల్ నాయయకత్వ సదస్సులో రాజకీయం, క్రీడలు, కళలు, మీడియా, ఆధ్యాత్మికత, పబ్లిక్ పాలసీ, వ్యాపారం, సామాజిక రంగం వంటి విభిన్న రంగాలకు చెందిన నాయకులు వారి స్ఫూర్తిదాయక జీవిత విశేషాలు పంచుకుంటారు.

**NSD**

-----------------------

**GOYAL-MAHARASHTRA**

మహారాష్ట్రలో ఛత్రపతి సంభాజీనగర్‌లోని ఔరంగాబాద్ పారిశ్రామిక నగరాన్ని దేశంలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయబోతున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఈరోజు పారిశ్రామిక వేత్తలతో చర్చల తర్వాత ఛత్రపతి శంభాజీనగర్‌లో విలేకరులతో గోయల్ మాట్లాడుతూ.. నగరంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సుమారు ఏడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. వీటి ద్వారా కార్మికులు, స్థానికుల కొరకు గృహ సముదాయాలు, ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**NSD**

----------------------

**Uttarakhand**

ప్రజలు అపరిమితంగా భూమిని కొనుగోలు చేయకుండా నిరోధించేందుకు ఉత్తరాఖండ్ కేబినెట్ కొత్త బిల్లుకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రజల మనోభావాలను పూర్తిగా గౌరవిస్తూ, కొత్త భూ బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల రాష్ట్ర వనరులు, సాంస్కృతిక వారసత్వం, పౌరుల హక్కులను కాపాడగలుగుతామని, అలాగే రాష్ట్ర వాస్తవిక గుర్తింపును కాపాడడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

**NSD**

----------------------

**PREZ-ARNUCHAL AND MIZORAM**

అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం రాష్ట్రాల అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ రెండు రాష్ట్రాల ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాలు గొప్ప సాంస్కృతిక వారసత్వాలు కలిగి ఉన్నాయని ప్రజలు ఆ సహజ వారసత్వాన్ని, సంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకుంటారని ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిలో కొత్త చరిత్రను లిఖించాలని సామాజిక మాధ్యమ పోస్టులో ముర్ము పేర్కొన్నారు.

**NSD**

----------------------

**JAISHANKAR - SOUTH AFRICA**

G20 విదేశాంగ మంత్రుల సమావేశం FMM లో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి డాక్టర్ S. జైశంకర్ ఈ రోజు నుండి రెండు రోజుల పాటు దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో పర్యటిస్తారు. దక్షిణాఫ్రికా అంతర్జాతీయ సంబంధాలు, సహకార మంత్రి రొనాల్డ్ లామోలా ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుపుతున్నారు. G20 FMM సమావేశంలో విదేశాంగ మంత్రి పాల్గొనడం ద్వారా G20 దేశాలతో భారత్ సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు గ్లోబల్ సౌత్ వాయిస్‌ని వినిపించడానికి అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ కొన్ని ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**NSD**

----------------------

**ICC-CHAMPIONS TROPHY**

ఐసిసి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రోజు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు, బంగ్లాదేశ్‌తో

తలపడనుంది. ఈ మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. కాగ నిన్న కరాచీలో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ 60 పరుగుల తేడాతో పాకిస్థాన్ పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 320 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. టామ్ లాథమ్ 118, విల్ యంగ్ 107 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకే ఆలౌటైంది. బాబర్ ఆజం 64, ఖుష్దిల్ షా 69 పరుగులు చేశారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్, విలియం ఓరూర్కే చెరో 3 వికెట్లు తీసుకుని న్యూజిలాండ్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా టామ్ లాథమ్ ఎంపికయ్యాడు.

**NSD**

---------------------

**WPL CRICKET**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్ పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్జ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. లక్ష్య ఛేధనలో ఢిల్లీ క్యాపిటల్స్ 3 వికెట్లు కోల్పోయి మరో బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. రేపు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ జట్లు తలపడతాయి.

**NSD**

---------------------

**REV PUNJAB - POLICE DISMISSAL**

అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న 52 మంది పోలీస్ అధికారులను పంజాబ్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ నిన్న చండీఘడ్ లో విలేకరులతో మాట్లాడుతూ వివిధ జిల్లాలకు చెందిన ఒక ఇన్స్పెక్టర్ , ఐదుగురు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 42 మంది కానిస్టేబుళ్లను డిస్మిస్ చేసినట్లు తెలిపారు.

**NSD**

-----------------------

**PM SOUL**

Prime Minister Narendra Modi will inaugurate the first edition of the SOUL Leadership Conclave at the Bharat Mandapam in New Delhi tomorrow. Bhutan Prime Minister Dasho Tshering Tobgay will deliver the keynote address as the Guest of Honor. The two day SOUL Leadership Conclave will serve as a premier platform where leaders from diverse domains like politics, sports, arts and media, the spiritual world, public policy, business and the social sector will share their inspiring life journeys.

**SWATI** **DP-I**

**20.02.2025**

**PREZ-ARNUCHAL AND MIZORAM**

President Droupadi Murmu has greeted the people of Arunachal Pradesh and Mizoram on their Statehood Day. In a social media post, the President said, both states have rich cultural heritage and expressed hope that people will preserve their extraordinary natural heritage and cultural traditions. President Murmu wished that the people of both the states will script new chapters of progress and excellence.

**DIPENDRA/1002**

**Jaishankar**

External Affairs Minister Dr. S. Jaishankar will begin a two-day visit to Johannesburg, South Africa from today to participate in the G20 Foreign Ministers' Meeting (FMM). He is visiting at the invitation of Minister of International Relations and Cooperation of South Africa, Ronald Lamola. The External Affairs Minister's participation in the G20 FMM will strengthen India's engagement with G20 countries and bolster the voice of the Global South in this important forum. Dr Jaishankar is expected to hold a few bilateral meetings in the margins of the Foreign Ministers' Meeting.

**MK::KR MP I**
**20.02.25**
**REKHA GUPTA-PM (Take alongwith 'DELHI CM SWORN IN EVENT')**

Delhi Chief Minister designate Rekha Gupta thanked the top leadership of the BJP for entrusting her with the responsibility of the post of Chief Minister. Talking to reporters in New Delhi, she thanked Prime Minister Narendra Modi. She added that the Prime Minister has shown immense faith in a commoner like her and bestowed such a big responsibility.

**[SB- REKHA GUPTA]**

https://x.com/ANI/status/1892306970297930228

**<><>RAHISUDDIEN/0744HRS**

**MK MP-II**
**20.02.2025**

**WPL CRICKET**

In the Women's Premier League (WPL) Cricket, Delhi Capitals defeated UP Warriorz by seven wickets at the Kotambi Stadium in Vadodara last night. Delhi Capitals won the toss and decided to bowl. UP Warriorz rode on opener Kiran Navgire's quick-fire half-century to post 166 for seven in 20 overs.

In reply, Delhi completed the chase with the loss of three wickets and a ball to spare. Captain Meg Lanning was at her majestic best through a fine 69, while Annabel Sutherland and Marizanne Kapp held their nerve to be unbeaten on 41 and 29. Annabel Sutherland is the Player of the match.

Tomorrow, Royal Challengers Bengaluru wil take on Mumbai Indians at the M Chinnaswamy Stadium in Bengaluru. <>

**SANYUKTA/NET/0658HRS**

**SWATI** **DP-I**
**20.02.2025**

**VIJENDER GUPTA-SPEAKER DELHI**

BJP leader and MLA from Rohini, Vijender Gupta will be sworn in as the Speaker of Delhi Assembly. He won from the Rohini Assembly constituency with a margin of more than 37 thousand votes, against Aam Aadmi Party's Pradeep Mittal.

Talking to reporters, Mr Gupta thanked the party for giving him the responsibility of Delhi Assembly Speaker. Mr Gupta said, he will fulfill his responsibility and expressed hope that there will be healthy discussions in the House.

**(Byte - Vijender Gupta)**

**https://x.com/PTI_News/status/1892434761811185951**

**<><><>**

**DIPENDRA/1041**

**SWATI :: MADHVI** **DP-I**

**20.02.2025**

**GOYAL-MAHARASHTRA**

Union Commerce Minister Piyush Goyal has announced plans to develop Aurangabad Industrial City (Auric) in Chhatrapati Sambhajinagar in Maharashtra into the country's premier industrial hub, positioning

Marathwada as a major center for industrial growth. Speaking to reporters in Chhatrapati Sambhajinagar today, Mr Goyal shared key outcomes from his discussions with entrepreneurs in Auric City.

He disclosed that an investment of approximately seven thousand crore rupees will be made to enhance the city’s infrastructure, including residential areas, hospitals, and universities for workers and residents. Furthermore, a skill development center and a start-up incubation hub will be established to foster innovation and equip the workforce with advanced skills.

**SAMARJIT THAKUR/CHHATRAPATI SAMBHAJINAGAR/MAIL/1143 HRS**

**DELHI-CM**

BJP leader Rekha Gupta will be sworn in as the new Chief Minister of Delhi at the iconic Ramlila Maidan in the national capital this afternoon. Delhi Lieutenant Governor V K Saxena will administer the oath of office and secrecy. The name of Mrs Gupta was announced as the new Chief Minister following Delhi BJP legislative party meeting in New Delhi last evening. She met Lieutenant Governor VK Saxena in Raj Niwas yesterday and staked claim to form the new government. The Lieutenant Governor accepted the claim and invited her to form the government. The new government in Delhi will have six cabinet ministers. They are Parvesh Sahib Singh, Ashish Sood, Manjinder Singh Sirsa, Ravinder Indraj Singh, Kapil Mishra and Pankaj Kumar Singh.

Prime Minister Narendra Modi, Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh among others will attend the swearing in ceremony. Chief Ministers and Deputy Chief Ministers of around 20 states have also been invited to attend the event. Meanwhile, Delhi Police has issued a traffic advisory in anticipation of large crowds. To manage the traffic during the event, certain diversions and restrictions will be in place.

**Uttarakhand**

The Uttarakhand, Cabinet has approved a stringent land law preventing people from buying limitless land. Soon after the Cabinet decision, Chief Minister Pushkar Singh Dhami, in a social media post said that fully respecting the longstanding demand of the people of the state and their sentiments, the Cabinet has approved the strict land law. He said this historic step will protect the resources of the state, cultural heritage and the rights of the citizens, as well as play an important role in maintaining the original identity of the state.